విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 19, జనవరి 2025

విజయ పాల డైరీ చైర్మన్ పదవి ఒకే కుటుంబానికేనా..!

▸40 ఏళ్లుగా ఎస్సీ ఎస్టీ, బిసి,మైనార్టీలు లేరా
▸కుటుంబ పాలనలో జరిగిన అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి

విశాలాంధ్ర – నంద్యాల అర్బన్: నంద్యాల జిల్లాలోని విజయ డైరీలో గత 40 ఏళ్లుగా ఉన్నత వర్గాలకే కుటుంబ పాలనగా చైర్మన్ పదవి వరిస్తుందని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అణగారిన వర్గాలకు మొండిచెయ్యి చూపుతున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు ఆరోపించారు. నంద్యాల పట్టణ సిపిఐ కార్యాలయంలో శనివారం కాంగ్రెస్, సిపిఐ ముఖ్య నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు, కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ యాదవ్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్, కాంగ్రెస్ నంద్యాల నియోజకవర్గ బాధ్యుడు సీ. పుల్లయ్య పాల్గొన్నారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ 1983లో అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విజయ పాల డైరీని స్థాపించి ఏర్పాటు చేశారని అప్పటి నుండి నేటి వరకు ఒకే కుటుంబ పాలనగా ఒకే వర్గానికి చెందిన వారికి పదవి దక్కుతుందని ఒక వర్గం గొడవ సృష్టించడంతో డైరెక్టర్ల ఎన్నికలను వాయిదా వేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. భూమా జగత్ విఖ్యాత్ రెడ్డిని డిఫాల్ట్ గా ప్రకటించినందున ఆయన వర్గీయులు ఎన్నికను అడ్డుకోవడం చూస్తుంటే భూమా విఖ్యాత్ రెడ్డి వర్సెస్ ఎస్వి జగన్మోహన్ రెడ్డి మాదిరిగా మారిపోయాయని వారన్నారు. జగత్ విఖ్యాత్ రెడ్డి గాని ఆయన మేనమామ జగన్మోహన్ రెడ్డి గాని పాల ఉత్పత్తిదారులు కాదని కేవలం పార్టీల సపోర్టుతోనే చైర్మన్ పదవికి పోటీ పడుతున్నారని అన్నారు. విజయపాల డైరీలో అక్రమాలు చోటుచేసుకున్నాయని అధికార పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారని ఈ ఆరోపణలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, అలాగే గత 40 సంవత్సరాలుగా డైరీలో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అలాగే ఏ ప్రభుత్వంలోనూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు దక్కలేదని ఇప్పటికైనా వారికి చైర్మన్ పదవి దక్కేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలన్నారు. న్యాయశాఖ మంత్రి ఎన్.ఎండి. ఫారుక్ ఇలాఖాలోనే ఎన్నికలు వాయిదా పడ్డాయి అంటే అర్థం చేసుకోవచ్చన్నారు. ఇద్దరు మంత్రులు ఉన్న జిల్లాలో ఎన్నికలు సజావుగా సాగకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా మంత్రులు కలెక్టర్ జోక్యం చేసుకొని ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని వారు కోరారు. త్వరలో అన్ని పార్టీల నాయకులతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి విజయపాల డైరీని సందర్శిస్తామని పై నాయకులు తెలిపారు.

నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

విశాలాంధ్ర – నంద్యాల అర్బన్ : నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఫిబ్రవరి 6,7,8,9 తేదీలలో శ్రీకాకుళంలో జరిగే అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ నంద్యాల జిల్లా సిపిఐ కార్యాలయంలో గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జి.నాగరాముడు మాట్లాడుతూ యువతీ యువకులందరికి ఉచితవిద్య, వైద్యం అందించాలని కోరారు. ఫిబ్రవరి నెలలో 6వ తేదీ నుండి 9వ తేదీ వరకు జరగబోయే రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు నంద్యాల పట్టణం నుండి అలానే జిల్లా నుండి పెద్ద ఎత్తున యువతి యువకులు రాష్ట్ర మహాసభలో పాల్గొని విజయవంతానికి తమ వంతు బాధ్యతగా అందరూ కృషి చేసి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాదు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కే భాస్కర్, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు విష్ణు రవికుమార్ ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రి స్వామి నాయకులు మూస్, సురేంద్ర, బాబు తదితరులు పాల్గొన్నారు.

తెలుగువారి ఆరాధ్య దైవం ఎన్టీఆర్ : మంత్రి

విశాలాంధ్ర – బనగానపల్లె : తెలుగు వారి ఆరాధ్యదైవం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి సందర్భంగా బనగానపల్లె తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి తదనంతరం రక్తదాన శిబిరాన్ని రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి ప్రారంభించారు. రక్తదాన శిబిరంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి స్వయంగా బ్లడ్ డొనేట్ చేసారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా వాణిజ్య విభాగ చైర్మన్ టంగుటూరి సీనయ్య, ఉప సర్పంచ్ బురానుద్దీన్, ఉప సర్పంచ్ బండి మౌలిశ్వర్ రెడ్డి, ఇస్మాయిల్ ఖాన్ , నంద్యాల జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు భూషణ, నంద్యాల జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు కృష్ణ నాయక్, బండారు ప్రకాష్, అత్తర్ కలాం,రంగస్వామి రెడ్డి, నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర – కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా జిల్లా మలేరియా నివారణ అధికారి కామేశ్వరరావుతో కలిసి ఆయన తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రం రికార్డులు, ఓపి, ల్యాబ్, మెడికల్ స్టోర్ తదితర వాటిని పరిశీలించారు. ఓపి చాలా తక్కువ ఉండడంతో ఆరోగ్య సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. అన్ని రకాల మందులు, వైద్యులు, రక్త పరీక్ష కేంద్రం తదితర సేవలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న ఓపి ఎందుకు తక్కువ ఉందని ప్రశ్నించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలోని చెత్త చెదారంతో పాటు కంపచెట్లను సిబ్బందితో కలిసి పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నాగజ్యోతి, విశ్వనాథ్, అను తేజశ్రీ, ల్యాబ్ టెక్నీషియన్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో 4 వేల మంది విద్యార్థులు

విశాలాంధ్ర – చాగలమర్రి : నంద్యాల జిల్లా పరిధిలో 33 వసతి గృహాల్లో 4 వేల మంది విద్యార్థులు ఉంటూ విద్యను అభ్యసిస్తున్నారని జిల్లా బిసి సంక్షేమ అధికారి,మండల ప్రత్యేక అధికారి ముస్తాక్ అహమ్మద్ తెలిపారు.శనివారం చాగలమర్రి పట్టణం లోని 5వ సచివాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి వివిధ రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉండే బిసి వసతి గృహాల్లో 400 మంది విద్యార్థులు 10వ తరగతి చదువుతున్నారన్నారు. వీరు వంద శాతం ఉత్తీర్ణతకు కృషి చేస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా 33 వసతి గృహాలకు గాను 27 సొంత భవనాలు ఉండగా మరో ఆరు వసతి గృహాలు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నామన్నారు. సొంత భవనాల స్థలాలకై ఇటీవలే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళామన్నారు. 27 మంది వార్డెన్లు గాను 15 మంది వార్డెన్లు మాత్రమే ఉన్నారన్నారు. ఖాళీల భర్తీకి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేంద్ర ప్రసాద్,ఈఓపిఆర్డి తాహీర్‌హుసేన్‌లు పాల్గొన్నారు.

సబ్ డివిజన్ ఏఎస్పీగా మందా జావలి

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల : నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీగా మందా జావలి ఆల్ఫోన్స్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ నేను 2022 బ్యాచ్ ఐపీఎస్, నాకిది ఫస్ట్ సబ్ డివిజన్ అని, నంద్యాల జిల్లాకు రావడం నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఎస్డిపిఓగా నా పరిధిలో నేను లా అండ్ ఆర్డర్ ను మెయింటైన్ చేయడం, అలాగే క్రైమ్ కంట్రోల్ కి కృషి చేస్తానన్నారు. ఒక మహిళా ఆఫీసర్ గా మహిళల సేఫ్టీ అనేది కూడా నాకొక కీ ప్రియారిటీగా ఉంటుందన్నారు. అలాగే ప్రజలు ఎప్పుడైనా సరే వారికి ఏ సమస్య వచ్చినా వాళ్ళు అప్రోచ్ అవ్వచ్చని, మా నుంచి క్విక్ గా,ప్రాంప్ట్ గా రెస్పాన్స్ ఉండేలాగా చూసుకునే బాధ్యత నాదన్నారు.

నాటు సారా బట్టీపై దాడి

విశాలాంధ్ర – ఆత్మకూర్ రూరల్ : నంద్యాల జిల్లా ఎస్పి అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఆత్మకూర్ పట్టణ డి.ఎస్.పి రామాంజి నాయక్ సూచనలతో, మండల పరిధిలోని సిద్ధపల్లి గ్రామ సివార్లలో నాటు సారాయి తయారీ చేయు బట్టీలను కనుకొని 08 ప్లాస్టిక్ డ్రమ్ము లలో గల సుమారు 1200ల లీటర్ల నానబెట్టిన సారాయి తయారు చేయడానికి ఉపయోగించే బెల్లం ఊటను ధ్వంసం చేసి 15 లీటర్ల నాటు సారాయిని స్వాధీనపరచుకొని, కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ నారాయణరెడ్డి . ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ డీఎస్పీగా కొలికిపూడి ప్రమోద్

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ డిఎస్పీగా కొలికిపుడి ప్రమోద్‌ను పోలీసు ఉన్నతాధికారులు నియమించారు. ఇక్కడ పనిచేస్తున్న రవికుమార్‌ను బదిలీ చేశారు. ఆయన స్థానంలో ఇటీవలే శిక్షణ పూర్తి చేసుకున్న గ్రూప్ 1 అధికారి కొలికిపూడి ప్రమోద్ ను నియమిస్తూ డీజీపీ ద్వారకా తిరుమలరావు ఉత్తర్వులు జారీ చేశారు. త్వరలో డిఎస్పి బాధ్యతలు స్వీకరించనున్నారు.

ఇంటితో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోండి

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా..

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల : మన ఇంటితో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ నంద్యాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణమంతా కలియతిరిగి పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని నివాసిత ప్రాంతాలు, గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, పాఠశాలలు, ఆసుపత్రులు, బస్ స్టాపులు, రైల్వేస్టేషన్లు, పరిశ్రమలు తదితర ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో పరిశుభ్రత కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టి పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. కలెక్టర్ వెంట స్వచ్ఛత కార్యక్రమంలో పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ రజియా సుల్తానా, డిపో మేనేజర్ గంగాధర్, వార్డ్ కౌన్సిలర్ శేషయ్య తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు నంద్యాల మున్సిపల్ కార్యాలయం నుండి మున్సిపల్ టౌన్ హాల్ వరకు నిర్వహించిన స్వచ్ఛత భారీ ర్యాలీని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారితో పాటు ఎమ్మెల్సీ ఇసాక్ బాషా జెండా ఊపి ప్రారంభించారు.

స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి పాటుపడదాం

విశాలాంధ్ర– కోవెలకుంట్ల: మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత పౌరులుగా మనందరిపై ఉందని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.కోవెలకుంట్ల పట్టణంలో శనివారం నిర్వహించిన "స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్" కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ప్రతి నెల 3వ శనివారం పరిసరాల శుభ్రతలో భాగం భాగంగా "స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివాస్" కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కోవెలకుంట్లలోని పాండురంగ స్వామి ఆలయం వద్ద నుంచి గ్రామపంచాయతీ సర్కిల్ వరకు ప్రజలతో కలిసి "స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్"ర్యాలీలో మంత్రి బిసి పాల్గొన్నారు. అనంతరం మానవహారంగా ఏర్పడి ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన మేరకు ప్రజలను భాగస్వామ్యం చేస్తూ నెలలో ప్రతి మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ హరిత ఆంధ్రప్రదేశ్ సంపన్న ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా మనమంతా మన గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రజలంతా సమష్టిగా ఈ కార్యక్రమంలో పాలు పంచుకొని తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. చెత్తాచెదారాలు వంటి వ్యర్థాలు కాలువల్లో వెయ్యకుండా ప్రజలు, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకరించాలని మంత్రి కోరారు. ఈ సందర్భంగా కోవెలకుంట్లలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి మంత్రి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వరప్రసాద్, ఈవో ఆర్డీ ప్రకాష్ నాయుడు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం నాగేశ్వర్ రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గడ్డం రామకృష్ణారెడ్డి, గడ్డం అమర్నాథ్ రెడ్డి,బివి ప్రసాద్ రెడ్డి,బనగానపల్లె నియోజకవర్గ వ్యాప్తంగా కూటమి నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ఆత్మకూరులో స్వర్ణాంధ్ర ..స్వచ్ఛ దివస్

విశాలాంధ్ర – ఆత్మకూరు రూరల్ : పట్టణంలో మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ ఆసియా మారుఫ్ అధ్యక్షతన కమిషనర్ రమేష్ బాబు పర్యవేక్షణలో పట్టణంలోని తిక్కయ్య స్వామి దర్గా సెంటర్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కౌన్సిలర్లుతో పాటు మెప్మా కార్యాలయ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, మున్సిపల్ కార్మికులు, టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు బన్నూరు రామలింగారెడ్డి, గోవిందరెడ్డి, శివప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

విశాలాంధ్ర – చాగలమర్రి : ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత అని జిల్లా బిసి సంక్షేమ అధికారి,మండల ప్రత్యేక అధికారి ముస్తాక్ అహమ్మద్,ఎంపీడీఓ రాజేంద్ర ప్రసాద్ లు తెలిపారు. శనివారం చాగలమర్రి పట్టణంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు విజయ్‌కుమార్,ఏఓ రంగ నేతాజీ,ఈఓఆర్డి తాహీర్‌హుసేన్,ఏఈలు కొండా రెడ్డి, జగ్గయ్య, ఏపిఎం నాగమ్మ,ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల,మండల స్వచ్ఛ ఆంధ్ర రిసోర్స్ కో ఆర్డినేటర్ రాజ్ కుమార్, సిబ్బంది ,పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

మన శుభ్రత – మన ఆరోగ్యం

విశాలాంధ్ర – వెలుగోడు : ప్రజలు ఇంటిని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల, ఆరోగ్యవంతులుగా ఉంటారని ఎంపీడీవో మధుసూధన రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. వెలుగోడు పట్టణంలో శనివారం స్వచ్ఛంధ్ర – స్వచ్ఛ దివాస్ కార్యక్రమం పై అధికారులు, సిబ్బంది, నాయకులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. పొట్టి శ్రీరాములు సెంటర్లో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో యుఒఆర్డి మురారి , గ్రామ కార్యదర్శి సుంకన్న, ఏఎస్ఐ శేషావలి , వెలుగోడు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జయపాల్, టిడిపి నాయకులు సిబ్బంది, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత అందరి లక్ష్యం

విశాలాంధ్ర – శిరివెళ్ల : మండల కేంద్రంలోని శిరివెళ్ల మేజర్ గ్రామ పంచాయతీ ఈఓ అశ్విని కుమార్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని శనివారం ముమ్మరంగా నిర్వహించారు. ఎంపీడీవో శివమల్లేశ్వరప్ప, తాసిల్దార్ పుష్పకుమారి, ఈఓపిఆర్డి శర్మ ఇతర అధికారులు ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రముఖులు హాజరు అయ్యారు. కార్యక్రమంలో ఏపిఎన్ రాజశేఖర్ రెడ్డి ఉపాధి హామీ ఏపీవో సచివాలయ ఉద్యోగులు, గ్రామపంచాయతీ అధికారులు,సిబ్బంది,మాజీ జెడ్పిటిసి యామాగుర్రప్ప, సూరా రామ,ఉల్లి వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

స్వచ్ఛతకై ఏకమవుదాం

విశాలాంధ్ర – రుద్రవరం : స్వచ్ఛతకై అందరం కలిసికట్టుగా ఏకమై స్వచ్ఛ ఆంధ్ర నిర్మాణానికి తోడ్పడుదామని మండల ప్రత్యేక అధికారి నాగరాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ పిలుపుమేరకు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాగ్యలక్ష్మి, టిడిపి మండల కన్వీనర్ ఎల్వి రంగనాయకులు,పి ఆర్ ఏ ఈ కమల్ సాహెబ్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుబ్రమణ్యం, పశు వైద్యాధికారి మనోరంజన్ ప్రతాప్, ఏపీవో ప్రతాప్, ఈవో సుబ్బారావు, రెవెన్యూ అధికారులు సంజీవరెడ్డి, ఓబయ్య, పంచాయతీ కార్యదర్శులు, వెలుగు సిబ్బంది,ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్

విశాలాంధ్ర – బనగానపల్లె : స్వచ్ఛ ఆంధ్ర సత్య దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు మండల స్థాయి అధికారులు ఎంపీడీవో కార్యాలయం నుండి అధికారులు ర్యాలీగా బయలుదేరి బేతంచెర్ల సర్కిల్ నందు ప్రతిజ్ఞ చేసి పాత ఆర్ అండ్ బి కార్యాలయం నందు, పెట్రోల్ బంక్ సర్కిల్ నందు చెత్త చెదారం శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ బి.నారాయణరెడ్డి, ఎంపీడీవో వెంకటరమణ, ఉప సర్పంచ్ బురానుద్దీన్, ఆర్ ఐ రాఘవేంద్ర, విద్యుత్ ఏఈ లు శ్రీనివాసులు, గజప్ప, ఏపీఎం అద్దాకుల శ్రీనివాసులు, డాక్టర్ సుజాత , అధికారులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ కిషోర్ అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంపై అవగాహన సదస్సును అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్ , మండల తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి, కౌన్సిలర్ హుస్సేన్ భాష, మున్సిపల్ కార్యాలయం ఇంజనీర్ తేజ, ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల : రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యమవుతుందని, స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దినోత్సవం కార్యక్రమం చేపట్టటం వల్ల గ్రామాలు, పట్టణాలు క్లీన్ అండ్ గ్రీన్ తో అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ పేర్కొన్నారు. శనివారం ముఖ్యమంత్రి ఇచ్చిన పిలుపు మేరకు పట్టణంలోని పద్మావతినగర్ ప్రాంతంలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

విశాలాంధ్ర – పాములపాడు : మండల కేంద్రమైన పనులపాడులో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ్ దివాస్ య్యొఖ కార్యక్రమాన్ని సర్పంచి భాగ్యమ్మ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాజుగారు, మండల అభివృద్ధి అధికారి చంద్రశేఖర్, ఏపీఓ విమలమ్మ, వెలుగు ఏపిఎం ఉమామహేశ్వరి వివిధ శాఖల అధికారులు సిబ్బందిని పాలొన్నారు.

రాజధానిని ఫ్రీజోన్‌గా ప్రకటించాలి

విశాలాంధ్ర–డోన్ : రాజధానిని ఫ్రీజోన్ గా ప్రకటించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రణత్ యాదవ్, ఏఐవైఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు పులి శేఖర్ అన్నారు. శనివారం డోన్ పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఈనెల జనవరి 22న నంద్యాల జిల్లా రామకృష్ణ డిగ్రీ కాలేజ్ లో జరగబోతున్న జిల్లా మాసభలను జయప్రదం చేయాలని కోరారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాజధానిని ఫ్రీ జోను గా ప్రకటించాలని, అక్కడ ఖాళీగా ఉన్న ఉద్యోగా లలో రాష్ట్రంలో ఉన్న 26 జిల్లాల నిరుద్యోగులకు అవకాశం కల్పించాలని వారు అన్నారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ మండల సహాయ కార్య దర్శి నాగరాజు, పట్టణ కార్యదర్శి దివాకర్, నాయకులు రాఘవేంద్ర, సాయికుమార్, అక్రమ్, కార్తీక్, సుభాన్,రవీంద్ర,మదన్,హరి పాల్గొన్నారు.

వందశాతం పనులు పూర్తి చేయకపోతే చర్యలు

విశాలాంధ్ర – చాగలమర్రి : మండలాల్లో నిర్దేశించిన ఉపాధి పనులు మార్చి చివరి నాటికి పూర్తి చేయకపోతే చర్యలు తప్పవని ఉపాధి జిల్లా పీడీ జనార్థనరావు హెచ్చరించారు. చాగలమర్రి పట్టణంలోని ఉపాధి కార్యాలయాన్ని శనివారం ఆయన తనిఖీ చేశారు. చాగలమర్రి మండలంలో ఉపాధి పనులు కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన 3ఎఫ్ఏలు, 2టీఏలకు షోకాజ్ నోటీసులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 2.16లక్షల మందికి జాబ్కార్డులు ఉన్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా 75 లక్షల పనిదినాలు ఈఏడాది కల్పించాల్సి ఉండగా ఇప్పటి వరకు 59.42లక్షల పనిదినాలు కల్పించడం జరిగిందన్నారు.మరో రెండు నెలల్లో పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టామన్నారు. జిల్లా వ్యాప్తంగా 860 మినీ గోకులాలు మంజూరయ్యాయని, ఇప్పటి వరకు 290 పూర్తయ్యాయన్నారు. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. చాగలమర్రి మండలంలో కేవలం 60శాతం పనులు మాత్రమే జరిగాయన్నారు. మిగిలిన 40శాతం రెండు నెలల్లో పూర్తి కాకపోతే చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు.కార్యక్రమంలో ఏపీడీ సాంబశివరావు, ఏపీవో నిర్మల, ఎంపీడీవో రాజేంద్ర ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల : తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక నందమూరి తారక రామారావని, గల్లి నుంచి ఢిల్లీ దాకా తెలుగువారి సత్తా చాటారంటూ ఎన్టీఆర్‌ని కొనియాడారు. నంద్యాల శ్రీనివాస్ సెంటర్ ఎన్టీఆర్ కాంప్లెక్స్ దగ్గర ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, ఏపీ సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి, దూదేకుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ బాబన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు,కళారాధన అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం టీడీపీ కార్యాలయం నందు ఉచిత వైద్య శిబిరాన్ని, బ్లడ్ డొనేషన్ క్యాంప్‌ను ఏర్పాటు చేశారు.

నిజాలను నిర్భయంగా వ్రాసే పత్రిక విశాలాంధ్ర

విశాలాంధ్ర – ఆత్మకూరు టౌన్: ప్రజా సమస్యలను ప్రభుత్వానికి అధికారులకు తెలియజేసే పత్రిక విశాలాంధ్ర అని సిపిఐ పార్టీ కార్యదర్శి ప్రతాప్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని సిపిఐ కార్యాలయం నందు విశాలాంధ్ర పాత్రికేయులు నరేష్ రెడ్డి, హరీష్ కుమార్ ల ఆధ్వర్యంలో విశాలాంధ్ర 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను సిపిఐ కార్యదర్శి ప్రతాప్, సిపిఐ పార్టీ సభ్యులు ఆవిష్కరించారు. సిపిఐ తాలూకా కార్యదర్శి మూర్తి జాబి, పుల్లయ్య, ఖాజా హుస్సేన్, హబీబ్ ఈ కార్యక్రమంలో నాయకులు,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర – నందికొట్కూరు : తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీక స్వర్గీయ నందమూరి తారకరామారావు అని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. శనివారం నందికొట్కూరు పట్టణంలోని అల్వాల సత్రంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నటుడిగా, నాయకుడిగా సమాజానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.అనంతరం మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బానీ, టీడీపీ నాయకులు మాజీ ఎంపీపీ ప్రసాద్ రెడ్డి, మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి , రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, కౌన్సిలర్లు జాకీర్ హుస్సేన్, కాతా రమేష్ రెడ్డి, మోహన్ రెడ్డి, గిరీశ్వర రెడ్డి, పలుచాని మహేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీఎం గారు.. జాబ్ క్యాలెండర్ ఎక్కడ..?

ఖాళీ ఉద్యోగాలన్నీ తక్షణమే భర్తీ చేయాలి

ఫిబ్రవరి 6న చలో శ్రీకాకుళం

విశాలాంధ్ర – ఓర్వకల్లు : అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర 22వ మహాసభలు శ్రీకాకుళంలో ఫిబ్రవరి 6 నుండి 9 వరకు జరుగుతున్నాయని ఫిబ్రవరి 6న యువత నిరుద్యోగులతో భారీ బహిరంగ సభకు యువత తరలిరావాలని అఖిల భారతీయ యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా కార్యదర్శులు కె.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శనివారం నాడు ఓరకల్లు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు ఏఐవైఎఫ్ 22 వ రాష్ట్ర మహాసభలకు సంబంధించిన పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా లిఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు సిపిఐ మండల కార్యదర్శి ఆవుల రమేష్‌లు మాట్లాడుతూ మహాసభల సందర్భంగా ఫిబ్రవరి 6న భారీ ప్రదర్శన బహిరంగ సభ ఉంటుందని సభకు రాష్ట్రం నలుమూలల నుంచి యువత నిరుద్యోగులు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు బాబు, రైతు సంఘంమండల కార్యదర్శి సుధాకర్, ఏఐవైఎఫ్ మండల నాయకులు వలి, మహబూబ్ బాషా, ఇస్మాయిల్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో పేదలకు 3సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు నిర్ణయం పట్ల హర్షం

నిబంధనలు సడలించాలి : సీపీఐ

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు : నివాస్థలం లేని పేదలకు గ్రామీణ ప్రాంతంలో మూడుసెంట్లు, పట్టణాల్లో రెండుసెంట్ల స్థలం ఇస్తామని రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడంపై సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.జగన్నాథం హర్షం వ్యక్తం చేశారు. శనివారం సీఆర్ భవన్‌లో సీపీఐ నగర కార్యదర్శి పీ రామకృష్ణారెడ్డితో కలసి ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయంను సీపీఐ స్వాగతిస్తుందని అయితే నిబంధనలు సడలించాలన్నారు. సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో పేదలకు గ్రామీణప్రాంతంలో ముడు సెంట్లు, పట్టణాల్లో రెండుసెంట్లు ఇవ్వాలని ఈనెల 2వ తేది నుండి 10వ తేది వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేయడం జరిగిందన్నారు. కర్నూలులో సీపీఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రభుత్వం రేషన్ కార్డు ఉండాలని, 5ఎకరాల మెట్టపొలం,రెండున్నర ఎకరా మాగాణి ఉన్న వారే అర్హుని నిబంధనలు పెట్టడం సమంజసం కాదన్నారు. రాయలసీమలో 10 ఎకరాలు ఉన్నా రైతు కూడా అప్పులతో వలసలు పోయో పరిస్థితి ఉందన్నారు. 15 సం క్రితం రేషన్‌కార్డు ఇచ్చారని రేషన్ కార్డు అర్హత ఆదారంగా తీసుకుంటే చాలా మంది అనర్హులైతారన్నారు. ఇటువంటి నిబంధనలను తొలగించాలన్నారు. అనంతరం సీపీఐ నగర కార్యదర్శి పీ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం సీపీఐగా హర్షిస్తున్నామన్నారు.నిబంధనలను సడలించాలన్నారు. ప్రతి పేదవానికి నివాస్థలం ఇవ్వాలని, ఇంటి నిర్మాణంకు 5లక్షలు మంజూరుచేయడమే కాకుండా ఇసుక,సిమెంట్, ఇనుము ఉచితంగా ఇవ్వాలన్నారు. ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న పేదలకు వెంట నే పట్టాలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్న గౌడ్, సీపీఐ నగర సహాయకార్యదర్శులు సీ.మహేష్,డి.శ్రీనివాసరావు, నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు, బీసన్నలు ఉన్నారు.

జమా తోట రైతును ఆదుకోవాలి

విశాలాంధ్ర – దేవనకొండ : దేవనకొండ గ్రామ నివాసి మాదిగ సోమన్న సన్ ఆఫ్ మారెప్పలకు నల్లచెలిమెల రెవిన్యూ గ్రామంలో 3.00 ఎకరాల పొలం ఉంది. అందులో 18 లక్షల రూపాయలు అప్పు చేసి పెట్టుబడి పెట్టి జామ, మామిడి,నారింజ, నిమ్మ, టెంకాయ మొక్కలు ఉసిరి మొదలగు1250 మొక్కలు నాటారు. 825 మొక్కలు కాళీ బూడిదయ్యాయి. 7 సంవత్సరాల పంట చేతికొచ్చిన సమయంలో గురువారం ఉదయం 11 గంటల సమయంలో పొలం దగ్గర ఎవ్వరు లేని సమయంలో మా పొలం పక్కన ఉన్న బోయ శేఖర్ సన్ ఆఫ్ మల్లేష్ అనే వ్యక్తి ద్వేషంతో మా జామ తోట మొత్తం కాల్చి బూడిద చేయడం జరిగిందని ఇప్పటివరకు తోటకు సంబంధించి 18 లక్షల రూపాయల పైన ఖర్చు పెట్టారు. దాదాపు 10 లక్షల పంట నష్టం జరిగిందని పంట కోసం చేసిన అప్పులు ఏ విధంగా తీర్చుకోవాలో అర్థం కాక ఏమి చేయాలో తోచక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చెయ్యడం సంబంధిత అధికారులకు కూడా సమాచారం ఇచ్చాం అని అన్నారు. ప్రభుత్వమే ఆదుకోవాలని రైతు వేడుకున్నారు. విషయం తెలుసుకున్న టీడీపీ నాయుకులు కప్పట్రాళ్ల మల్లికార్జున శనివారం పొలం దగ్గరికి వెళ్లి కాలి బూడిద అయినా జమ తోటను పరిశీలించి రైతును పరామర్శించించారు.

ఇసుక తవ్వకాలను నిషేధించాలి

- రైతుల పంట పొలాలను కాపాడాలి
- క్షేత్రస్థాయిలో చెరువు పరిశీలన...
- సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య

విశాలాంధ్ర-ఆస్పరి : మండల పరిధిలోనే వెంగలాయ దొడ్డి చెరువు పరివాహక ప్రాంతంలో ఇసుక త్రవ్వకాలను నిషేధించి రైతుల పంట పొలాలను కాపాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య డిమాండ్ చేశారు. శనివారం వెంగలాయ దొడ్డి చెరువు పరివాహక ప్రాంతాన్ని వెంగళాయ దొడ్డి చెరువు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గిడ్డయ్య మాట్లాడుతూ ఆస్పరి మండలం వెంగళాయ దొడ్డి చెరువు ఆయకట్టు కింద ఖరీఫ్ సీజన్లో వెయ్యి ఎకరాలకు, రబీ సీజన్లో ఐదు వందల ఎకరాలకు సాగు నీటిపారుదల కలదన్నారు. ఈ చెరువు మైనర్ ఇరిగేషన్ శాఖ పరిధిలో ఉందని, చెరువు కింద కైరుప్పల, కారుమంచి, దొడగొండ, కల్లపరి, డీ.కోటకొండ, బైలు పత్తికొండ యాటకల్లు, చెన్నంపల్లి గ్రామాల రైతులకు ఆయకట్టు భూములు ఉన్నాయన్నారు. చెరువులో సమృద్ధిగా నీళ్ళు ఉంటే చుట్టుపక్కల గ్రామాల రైతులకు వేల ఎకరాలకు వాళ్లు వేసుకున్న బోర్లకు సమృద్ధిగా భూగర్భ జలాలు అందుబాటులో ఉంటాయన్నారు. హంద్రినీవా నుండి ఎడమ తూము పొడిగించి వెంగలయ దొడ్డి చెరువుకు, లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరును చెరువులోకి వెంగలాయదొడ్డి చెరువు ఆయకట్ట భూమిని కొంతమంది అన్యాక్రాంతం చేసుకోవడం తక్షణమే ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు వెంగళాయదొడ్డి చెరువును సర్వే చేయాలన్నారు. వెంగలాయదొడ్డి చెరువును ఇరిగేషన్, పోలీస్, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా ఏకమై చెరువును కాపాడాలన్నారు.అయితే ప్రస్తుతం చెరువులో మరియు చుట్టుపక్కల భూములలో ఉన్న ఇసుకను కొంత మంది నాయకులు వ్యాపారులుగా, ఇసుక తోడేల్లుగా అవతారమెత్తి ఆదోని పట్టణం చుట్టుపక్కల ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇసుక తరలిపోవడంతో ప్రధాన చెరువు కట్ట బలహీనపడటంతో పాటు చుట్టుపక్కల ఉన్న రైతుల బోర్లలో భూగర్భ జలాలు అడుగంటి పోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీని కారణంగా ఆయకట్టు రైతులతో పాటు చుట్టుపక్కలున్న బోర్లు వేసుకున్న రైతులు వేలాది ఎకరాల పంటలు పండించుకోవడానికి ప్రమాదకరంగా మారిందని వాపోయారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు, చిన్న నీటిపారుదల శాఖ అధికారులు స్పందించాచి అన్ని గ్రామాల్లో ఇసుక తరలింపు నిషేధిస్తున్నట్లు దండోరా వేయించి,వెంగలాయదొడ్డి చెరువు పరివాహక ప్రాంతాన్ని, రైతుల పంట పొలాలను కాపాడాలని జిల్లా అధికారులను కోరారు. లేని పక్షాన అన్ని రైతాను ప్రజలను సమయ గురించి పెద్ద ఎత్తున పోరాటాలు కొనసాగిస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. వెంగళాయ దొడ్డి చెరువు పరిరక్షణ సమితి అధ్యక్షులు విరుపాక్షి,ఎంపీటీసీ మల్లన్న, కైరుప్పల సర్పంచ్ వీరభద్ర,సాగునీటి సంగం డైరెక్టర్లు అనిల్ పెద్ద వీరభద్ర, రైతు సంఘం నాయకులు వీరేష, వెంకటేశు, సుంకన్న, హనుమంతు, గోపాల, దేవేంద్ర, రామాంజనేయ, రంగప్ప, మల్లి, శరవప్ప, రాజశేఖర్, యువజన సంఘం నాయకులు రమేషు, రాజశేఖర్, రెవెన్, సురేష్, రైతులు పాల్గొన్నారు.

రైతన్న డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు : ఏపీ రైతుసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2025 రైతన్న డైరీని ఏపీ రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం, ఏపీ రైతుసంఘం జిల్లా కార్యదర్శి పంపన్న గౌడ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. శనివారం సీఆర్ భవన్‌లో ఏపీ రైతుసంఘం సహాయ కార్యదర్శి డీ.శ్రీనివాసరావు, సీపీఐ నగర కార్యదర్శి పీ.రామకృష్ణారెడ్డి, నాగరాజు, మహేష్, తదితరులు డైరీని ఆవిష్కరించారు.

ఏఐటీయూసీ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు : ఏఐటీయూసీ 2025 క్యాలెండర్‌ను శనివారం ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.లలిత,ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మునెప్ప,రాజు, నగర కార్యదర్శి చంద్రశేఖర్, నగర డిప్యూటీ కార్యదర్శి రామాంజనేయులు, ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఈశ్వర్, నగర అధ్యక్ష కార్యదర్శులు రాము ,కృష్ణారెడ్డి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి డి.సి రహిమాన్, నల్లన్న, మొదలగువారు ఆవిష్కరించారు.

ఏఐఎస్ఎఫ్ నూతన క్యాలెండర్ విడుదల

విశాలాంధ్ర – కర్నూలు : ఏఐఎస్ఎఫ్ కర్నూలు జిల్లా సమితి ఆధ్వర్యంలోన 2025 సంవత్సర నూతన క్యాలెండర్లను సీఆర్ భవన్‌లో శనివారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న ,ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వి.నాగరాజు ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.అభి సి.అశోక్ నగర సహాయ కార్యదర్శి వర్ధన్ నగర నాయకురాలు అక్షర, పండు, నగర నాయకులు పాల్గొన్నారు.

షరతులు లేని బ్యాంకు రుణాలు మంజూరు చెయ్యాలి

విశాలాంధ్ర – దేవనకొండ : దేవాదాయ, ధర్మదాయ, వివిధ ట్రస్ట్ భూములలో సాగు చేసుకుంటూ కౌలు రైతు కార్డు పొందిన ప్రతి రైతుకు సొంత భూమితో సంబంధం లేకుండా బ్యాంకుల నందు రుణాలు మంజూరు చేయా లని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే.తిమ్మయ్య, రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షులు వై.కందప్పలు డిమాండ్ చేశారు శనివారం పట్టణంలో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఎదుట కౌలు రైతులతో ధర్నా నిర్వహించి, అనంతరం మేనేజర్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. వారు మాట్లాడుతూ రోజు రోజుకి సాగు భూమి విస్తీర్ణం తగ్గుతుంది, జనాభా పెరుగుదల అధిక మవుతుందన్నారు. కుటుంబ పోషణ భారం అవుతుడడంతో భూయజమాని దగ్గర నుంచి భూముని కౌలుకి చేసి సాగు చేయడం జరుగుతుందని గుర్తు చేశారు. భూమిని కౌలుకి చేసే ప్రతి రైతు పేదవాడే నని గమనించి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారము కౌలు రైతులకు ఎటువంటి జామీను అవసరం లేని ,వడ్డీ లేని రుణాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులను ఆదుకోలేని పక్షంలో బ్యాంకుల ముందు ఆందోళన చెపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, రైతు సంఘం నాయకులు వై.శేఖర్, కృష్ణ, మనోహర్, కవులన్న,పటేల్, రామంజి, రఫీ, నరేష్, రామాంజనేయులు పాల్గొన్నారు.

జిల్లాను పరిశుభ్రంగా ఉంచుకుందాం

ప్రజల సహకారం, భాగస్వామ్యంతో విజయవంతం చేయాలి....జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర – గూడూరు : "స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్" కార్యక్రమం ద్వారా జిల్లాను పరిశుభ్రంగా ఉంచుకుందామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శనివారం గూడూరు నగర పంచాయతీలో నిర్వహించిన "స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛదివస్" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, కోడుమూరు శాసనసభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని పరిశుభ్రంగా తీర్చి దిద్దాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛదివస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రతి నెల మూడవ శనివారం ఒక థీమ్ తో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ రోజు "న్యూ ఇయర్– క్లీన్ స్టార్ట్" అన్న థీమ్‌తో స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించుకుంటున్నామన్నారు. శనివారం నుండి ప్రతి నెల మూడవ శనివారం జిల్లాలో ఉన్న 484 గ్రామ పంచాయతీల్లో, నాలుగు మున్సిపాలిటీలలోని అన్ని వార్డుల్లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామాలు, పట్టణాల్లో ఉన్న చెత్త చెదారాన్ని తొలగించుకుని, పరిశుభ్రంగా ఉంచాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టిందని, అందరి భాగస్వామ్యం, సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ అన్ని రాష్ట్రాలు, అన్ని జిల్లాలు మండలాలు, గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ గ్రామస్థులతో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను చేయించారు. జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే అన్న క్యాంటీన్ ఆవరణంలో మొక్కలు నాటి, పాత మార్కెట్ ప్రాంతంలో ఉన్న చెత్త చెదారాన్ని ఊడ్చి శుభ్రం చేశారు. అంతకుముందు అంబేద్కర్ సర్కిల్ నుండి అన్న క్యాంటీన్ వరకు నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, మైనార్టీ సంక్షేమ అధికారి సబీహా పర్వీన్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, డిపిఓ భాస్కర్, జిల్లా పరిషత్ సీఈఓ నాసరరెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్లు అస్లాం బాషా, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

విశాలాంధ్ర-ఆదోని : పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని మున్సిపల్ చైర్పర్సన్ శాంత, మున్సిపల్ కమిషనర్ కృష్ణ,మున్సిపల్ డిప్యూటీ ఇంజనీర్ చలపతి అన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి అంబేద్కర్ కూడలి, కోట్ల సర్కిల్ మీదుగా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రంజిత్, వెల్ఫేర్ సెక్రటరీలు,శానిటేషన్ సిబ్బంది రవి,పులికొండ, నాగరాజు, మహబూబ్ బాషా మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

వస్త్ర జూట్ సంచులను వాడదాం

విశాలాంధ్ర – క్రిష్ణగిరి : ప్లాస్టిక్ వాడకం నిషేధించి వస్త్ర, జూట్ సంచులను వాడి కాలుష్యాన్ని నియంత్రించాలని ఎంపీడీవో మోహన్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన క్రిష్ణగిరి బస్టాండ్‌లో స్వచ్ఛఆంధ్ర దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దేవా చంద్రశేఖర్ ,మెడికల్ అధికారి డాక్టర్ ప్రదీప్, ఈవో ఇన్చార్జి ఈఓఆర్డి లచ్చప్ప, సచివాలయ సిబ్బంది,అంగన్వాడి సిబ్బంది టిడిపి నాయకులు దామోదర్ నాయుడు, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత దివాస్‌ను చేపట్టిన జిల్లా పరిషత్ సిబ్బంది

విశాలాంధ్ర– జిల్లా పరిషత్ కర్నూల్ : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ ఇచ్చే మార్గదర్శకాలను అనుసరించి శనివారం జిల్లా పరిషత్‌లో స్వచ్ఛత దివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ సిబ్బంది కార్యాలయంలో ఆవరణలోని చెత్తాచెదారాన్ని వేరువేసి శుభ్రతను పాటించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖలకు చెందిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

విశాలాంధ్ర–సి.బెళగల్ : పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని సి.బెలగల్ మండల స్పెషల్ ఆఫీసర్ శ్యామల ఎంపీడీవో రాణెమ్మ అన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయం నుండి కొత్త బస్టాండు మరియు పాత బస్టాండు తదితర క్రీడల యందు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి ఈశ్వరయ్య స్వామి, ఎంపీపీ బొంతల మునెప్ప, సి బెలగల సర్పంచ్ పాండు రంగన్న, ఏపిఎం రమేష్, పంచాయతీ కార్యదర్శులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర..స్వచ్ఛ దివస్

విశాలాంధ్ర – ఆదోని రూరల్ : స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్‌లో భాగంగా శనివారం మండలం లోని మండగిరి గ్రామపంచాయతీలో ఇన్చార్జ్ సబ్ కలెక్టర్ అజయ్ కుమార్,తహశీల్దార్ శివరాముడు,ఎంపీడీవో రాజేంద్రప్రసాద్‌తో పాటు కూటమి నాయకులు టిడిపి నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ, మాజీ ఎంపీపీ బదాయి పంపాపతి,బిజెపి సీనియర్ నాయకులు విట్టా రమేష్,మురళి పలవురు చీపురు పట్టి చెత్తాచెదారాన్ని తొలగిస్తూ శుభ్రపరిచారు.

పర్యావరణ పరిరక్షణ అందరి లక్ష్యం

విశాలాంధ్ర – గోనెగండ్ల : పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని డీపీఎల్ఓ నూర్జహాన్ బేగం, ఎంపీడీవో మణి మంజరి, ఈవోపీఆర్డి అనంతసేన, సర్పంచ్ పూజారి హైమవతి, వార్డు సభ్యులు అక్బర్‌లు అన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా స్థానిక గ్రాంధాలయం కార్యాలయం నుంచి వైఎస్ ఆర్ సర్కిల్ మీదుగా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నజీర్ సాహెబ్ తిరుపతయ్య, సచివాలయం, సిబ్బంది, పంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టండి

కర్నూలు–బళ్లారి నాలుగు లైన్ల రహదారి నిర్మాణాన్ని తక్షణమే చేపట్టాలి

విశాలాంధ్ర – కోడుమూరు : కర్నూలు పార్లమెంటు పరిధిలోని 7నియోజకవర్గాలకు ముఖద్వారమైన కోడుమూరు మీదుగా పత్తికొండ, ఆలూరు నియోజకవర్గాల మీదుగా కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి వరకు,ఇటుపక్క ఎమ్మిగనూరు,ఆదోనిల తోపాటు మంత్రాలయం,ఉరుకుంద పుణ్యక్షేత్రాలకు వెళ్లే రహదారిలో తరచు ఏదో ఒకచోట జరిగే రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు కూటమి ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులు,రోడ్లు, భవనాల శాఖ ఉన్నతాధికారులు రోడ్డు ప్రమాదాల నివారణకు వెంటనే చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ,చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుగుడే మాధవ స్వామి,సిపిఐ నాయకులు బి రాజు,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డి శేషుకుమార్, ఏఐటియుసి నాయకులు ఎం.రాముడులు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని స్థానిక సిపిఐ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన సాయే శ్రీనివాసులు,మదుగుండు సోమశేఖర్,బండా శ్రీనివాసులు అనే ముగ్గురు చేనేత కార్మికుల మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, ఘనంగా ఉద్యమ నివాళులర్పించారు. వారి మృతికి పార్టీ నాయకులు, కార్యకర్తలు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర – పెద్దకడబూరు : మండల పరిధిలోని చిన్నతుంబలం, కల్లుకుంట,కంబలదిన్నె,జాలవాడి, గంగులపాడు,పెద్దకడబూరు తదితర గ్రామాల్లో శనివారం స్వచ్ఛత దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రమైన పెద్దకడబూరులో మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అధికారులు, టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, మండల అధ్యక్షులు బసలదొడ్డి ఈరన్నలు ఆదోని బైపాస్ రహదారిలో చీపురు చేత పట్టి చెత్త చెదారాన్ని తొలగించారు. బస్టాండ్ ఆవరణంలో మానవహారం నిర్వహించి ప్రతి ఒక్కరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జయరాముడు, సూపరింటెండెంట్ నాగరాజు, ఏపీఓ ఖాదర్ బాషా, ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయకుమారి, ఐకేపి సిబ్బంది, నాయకులు బసలదొడ్డి ఈరన్న, మల్లికార్జున, మీసేవ ఆంజనేయ, అంజి, నరసన్న, తిక్కన్న తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర – వెల్దుర్తి : మండల కేంద్రంలోని వడ్డెర సంఘం అధ్యక్షుడు వడ్డే మహేష్ బాబు ఆధ్వర్యంలో వడ్డగిరిలో వెలసిన సుంకులమ్మ అమ్మవారికి ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబుతో పాటు ఎల్.ఈ.జ్ఞానేశ్వర్ గౌడ్, బొమ్మిరెడ్డి పల్లె సుబ్బారాయుడు, మండల అధ్యక్షుడు బలరాం గౌడ్, యువ నాయకులు రమాకాంత్ రెడ్డి,ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వడ్డెర సంఘం నాయకులు వడ్డే అశోక్ కుమార్, మల్లికార్జున, గోవర్ధనగిరి బ్యాండ్ మద్దిలేటి, ఎల్లనాగి, రాము, చిన్న రంగడు, తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర – వెల్దుర్తి : మండల కేంద్రంలో స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఆధ్వర్యంలో బి.మాధవస్వామి 2025 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కర్నూలు జిల్లా ఆటో యూనియన్ సహాయ కార్యదర్శి కె.యేసయ్య, కర్నూల్ జిల్లా భవన నిర్మాణ అధ్యక్షుడు జి.నాగమద్దయ్య, చేతుల మీదుగా నూతన క్యాలెండర్ ఆవిష్కరించినారు. సిపిఐ పట్టణ కార్యదర్శి ఆటో యూనియన్ నాయకులు రాము, తదితరులు పాల్గొన్నారు.

ఆదోని డీఎస్పీగా మర్రిపాటి హేమలత

విశాలాంధ్ర – ఆదోని క్రైం: ఆదోని డీఎస్పీగా మర్రిపాటి హేమలతను నియమిస్తూ రాష్ట్ర డిజిపి తిరుమలరావు ఆదేశాలను జారీ చేశారు. 2022 గ్రూప్–1 ప్రవేశ పరీక్షల్లో ప్రతిభను చాటి డీఎస్పీగా నియమితులయ్యారు. ఆదోని డీఎస్పీగా పనిచేస్తున్న సోమన్న బదిలీ కావడంతో ఆయన స్థానంలో 2022 గ్రూప్ -1 కు చెందిన మర్రిపాటి హేమలతను ఆదోని ఎస్డిపిఓగా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.

19న నిరసన : వామపక్ష పార్టీలు

విశాలాంధ్ర – ఆదోని : అంబేద్కర్ పై వ్యాఖ్యలను నిరసిస్తూ అమిత్‌షా పర్యటనను వ్యతిరేకించాలని, ఈనెల 19న రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష పార్టీలు నిరసనకు పిలుపునివ్వడం జరిగిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్ బాబు, సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఎంకప్ప సిపిఐ పట్టణ కార్యదర్శి సుదర్శన్,బసాపురం గోపాల్ ,సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు తిప్పన్న, గోపాల్, నాయకులు వీరేష్, వెంకటేష్, తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ ఆదోని పట్టణంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈ నెల 19న స్థానిక మున్సిపల్ గ్రౌండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు. నిరసనకు ప్రజలు తమ మద్దతునిచ్చి పాల్గొనాలని, జయప్రదం చేయాలని వామపక్ష నేతలు పిలుపునిచ్చారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర -దేవనకొండ : మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయం నందు సిపిఐ మండల కార్యదర్శి నరసరావు ఆధ్వర్యంలో విశాలాంధ్ర 2025 సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ 73 సంవత్సరాలు పూర్తి చేసుకొని వాస్తవాలను వెలికి తీసి అక్షరక్షరం అభ్యుదయం అనే నిదానంతో ప్రజలు అభ్యుదయం కొరకు పాటుపడే పత్రిక విశాలాంధ్ర అని సుదీర్ఘమైన చరిత్ర కలిగిన పత్రిక విశాలాంధ్ర పత్రిక అని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజల మన్నాలు పొందుతున్న పత్రిక విశాలాంధ్ర పత్రిక అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రైతు సంఘం మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు, కృష్ణ ,కోమేష్ ,భాష, రామంజి ,నరేష్ ,రఫీ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 19, జనవరి 2025

గ్రామాలకు గ్రామాలు ఖాళీ

విశాలాంధ్ర - కౌతాళం: మండలంలో చిన్న కారు రైతులు, రైతు కూలీలు ఉపాధి లేక వలస బాట పట్టారు. మండల పరిధిలోని పలు గ్రామాలు ఓబులాపురం, చిరుతపల్లి, మల్లన్న హట్టి తదితర గ్రామాల నుండి వందల్లో వలస వెళ్తున్నారు. మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మిరప పంట దెబ్బతినడంతో పంట దిగుబడి రాక రైతులు కోలుకోలేని పరిస్థితి నెలకొంది . పంట అమ్మిన ఎరువుల మందులకు కూలీలకు కూడా సరిపోవని, పెట్టిన పెట్టుబడికి వడ్డీలు కట్టలేక చాలా ఇబ్బందులకు గురవుతున్నామని అన్నారు వేరే దారి లేక గుంటూరు ,తిరుపతి, బెంగళూరుకు వలస వెళుతున్నామని తెలిపారు, కూటమి ప్రభుత్వం మా అలాంటి మధ్య తరగతి, రైతులకు వంట నష్టపరిహారం, క్రాప్ ఇన్సూరెన్స్ ఇచ్చి రైతులను ఆదుకోవాలని గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు అన్ని విధాల సహకారం అందించాలన్నారు.

సాహిత్య చరిత్రలో సాహితీ స్రవంతిది చారిత్రక అధ్యాయం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : తెలుగు సాహిత్య చరిత్రలో సాహితీ స్రవంతిది చారిత్రక అధ్యాయమని, ప్రగతిశీలసాహిత్యాన్ని ముందుకు తీసుకువెళ్లడంలో విశేషమైనకృషి చేస్తుందని ప్రసిద్ధజర్నలిస్ట్, సాహితీ స్రవంతి రాష్ట్ర గౌరవాధ్యక్షులు తెలకపల్లిరవి అన్నారు. శనివారం తెలకపల్లి నరసింహయ్య 6వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన నివాసాన్ని సాహితీస్రవంతి ప్రాంతీయ కార్యాలయంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగానే 108 సంవత్సరాల క్రితం అనగా 1917లో కర్నూలులో అచ్చయిన ఉయ్యాలవాడ రామచంద్రారావు చతురిక నవలను ప్రచురించి వెలువరించారు. ఈ పుస్తకాన్ని గాడిచర్ల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చంద్రశేఖర కల్కూర ఆవిష్కరించారు. అంతకుముందు ప్రాంతీయ కార్యాలయాన్ని సైతం కల్కూర రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ చారిత్రక నవలను తన పరిశోధనలో భాగంగా తెలకపల్లిరవి తీసుకువచ్చారు. పుస్తకావిష్కరణ సభకు సాహితీస్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగారమోహన్ సభాధ్యక్షులుగా వ్యవహరించారు. ముందుగా కామ్రేడ్ తెలకపల్లి నరసింహయ్య చిత్రపటానికి అతిథులు వివిధ ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు పూలమాలవేసి ఘనంగా జోహార్లు అర్పించారు. ఆవిష్కర్త మాట్లాడుతూ సాహిత్యచరిత్రలో కర్నూలు ప్రాంతానికి విశిష్టమైన స్థానం ఉందని ఎంతో మంది చారిత్రక పరిశోధకులు స్వరాజ్యానికంటే ముందు ఆనాటి సమాజానికి గొప్ప సాహిత్యాన్ని అందించారని, అందులో వనంశంకరశర్మ ,గాడిచర్ల సర్వోత్తమరావు ప్రముఖులని అన్నారు. తెలకపల్లిహరి మాట్లాడుతూ ఉద్యమాలకు తమ కుటుంబం ఎప్పటికీ బాసటగా ఉంటుందని అన్నారు. సభలో విరసం నాయకులు పాణి, నాగేశ్వరాచారి, రాయలసీమ ప్రచురణల సంపాదకులు మారుతీపౌరోహితం, ఇనాయతుల్ల, కవులు సయ్యద్ జహీర్ అహ్మద్, ఆద్య మెడికల్స్ అధినేత ఏవీ రెడ్డి, సాహితీ స్రవంతి కర్నూలు జిల్లా గౌరవాధ్యక్షులు యంపీ బసవరాజు జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఆవుల బసప్ప, ఆవుల చక్రపాణియాదవ్, నగరాధ్యక్షులు విజయులు తనగల, ప్రధాన కార్యదర్శి అయ్యన్న, నంద్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసమూర్తి,నీలంవెంకటేశ్వర్లు కవులు పార్వతయ్య, రేవుల శ్రీనివాసులు, మునిస్వామి, బోయ మంద్ల శేఖర్ వివిధ ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు, మహిళా సంఘం నాయకులు, విద్యార్థి, యువజన సంఘం నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

స్వచ్ఛతకై ఏకమవుదాం

విశాలాంధ్ర - ఓర్వకల్లు : "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్" కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఓర్వకల్లు మండలం, నన్నూరు గ్రామ పంచాయితీ నందు మండల స్పెషల్ ఆఫీసర్ డ్వామా పిడి శ్రీ పి.వెంకట రమణయ్య హాజరయ్యారు. గ్రామములలో వీధులన్ని పరిశీలిస్తూ ఆశుభ్రము ఉన్న చోట గ్రామ పంచాయితీ సానిటేషన్ వారితో శుభ్రం చేయించి, అక్కడ ప్రజలకు యంపిడిఓ.యన్.శ్రీనివాసులు, ఇఓఆర్డి సుబ్బారాయుడు, పంచాయితీ కార్యదర్శి షెక్ బషిరున్ బి సచివాలయ సిబ్బందితో పరిశుభ్రముపై అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమములో టీడీపీ నాయకులు విశ్వేశ్వర్ రెడ్డి, టి.విజేయుడు, ఖాజా మియ,షాంశుద్దీన్ సర్కార్ బుజ్జప్ప,, కృష్ణ రెడ్డి, పటేల్ మోహన్, సర్దార్ బేగ్ పాల్గొన్నారు. అదేవిధంగా ఓర్వకల్లు మండలము లొద్దిపల్లె గ్రామం నందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద ఉపాధి కూలేలతో జరుగుతున్న చెక్ డ్యాం కాల్వ నందు జరుగుతున్న పూడిక తీసివేత పనిని పరిశీలించారు. అక్కడ కూలీలతో మాట్లాడుతూ పనిని ప్రభుత్వం నిర్దేశించిన దినసరి కూలి రూ.300/-కి వచ్చేవిధంగా నాణ్యతగా పని చేయాలని తెలిపారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి కూలి దారుడు ఉపాధి పనికి వచ్చి 100 రోజులు పని కల్పించుకొని ఉపాధి హామీ పథకం నందు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు. సందర్శనలో భాగంగా ఓర్వకల్లు ఉపాధి హామీ ఏపిఓ పి.కుమార్ సాయి నాథ్, ఫీల్డ్ అసిస్టెంట్ యు.మహేష్ పాల్గొన్నారు.

నీటి కుంటలో పడి బాలుడి మృతి

విశాలాంధ్ర - ఆస్పరి : ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి అరేళ్ళ బాలుడు మృతి చెందిన ఘటన మండల పరిధిలోనే పుటకలమర్రి గ్రామంలో శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... పుట్టుకలమర్రి గ్రామానికి చెందిన బోయరాజు, అనిత దంపతుల మొదటి సంతానం రాజేష్ (6) శనివారం పొలం పనులకు తల్లిదండ్రులతోపాటు కుమారుడిని కూడా వెంటపెట్టుకొని వెళ్లారు. అయితే పొలంలో ఉన్న నీటి కుంటలో ప్రమాదవశాత్తు బాలుడు నీటి కుంటలో పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు నీటి కుంటలో పడిపోయిన బాలు నుండి పైకి తీశారు. అప్పటికే అపస్మారక స్థితిలో వెళ్లిపోయాడు. ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా ప్రతిమ చికిత్స అనంతరం బాలుడు శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడుతుండటంతో కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి వైద్యులు రిఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది. పోస్టుమార్టం నిమిత్తం బాలుడి మృతి దేహాన్ని మార్చురీకి తరలించారు. ముత్తుకూరు గ్రామంలో ప్రైవేట్ పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్నాడు. కన్నా కొడుకు మృతి చెందడంతో తల్లి తండ్రులు బంధువులు సోకసంద్రంలో మునిగిపోయారు.

ఆలయ ధర్మకర్త ఎంపిక వాయిదా

ధర్మకర్త పదవికి త్రిముఖ పోటీ

విశాలాంధ్ర - పెద్దకడబూరు : పెద్దకడబూరు మండలంలోని చిన్నకడబూరు గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి ఆలయ ధర్మకర్త ఎంపికకు శనివారం పోలీసు స్టేషన్ బందోబస్తు మధ్య గ్రామ పెద్దల సమావేశం జరిగింది. అయితే ఆలయ ధర్మకర్త పదవికి గౌళ్ల వర్గీయులు మూడు గ్రూపులుగా చీలి పోయి నువ్వా నేనా అన్న రీతిలో పోటీలో నిలిచారు. వైసీపీ నుండి వెంకటేష్, హనుమంతరెడ్డి, టీడీపీ నుండి నల్లారెడ్డి ఆలయ ధర్మకర్త ధర్మకర్త పదవికి పోటీలో నిలిచారు. గత వైసీపీ హయాంలో మాజీ సర్పంచ్ నారాయణ రెడ్డి కుమారుడు వెంకటేష్ ఆలయ ధర్మకర్తగా కొనసాగారని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండడంతో గౌళ్ల నల్లారెడ్డికి ఆలయ ధర్మకర్తగా అవకాశం ఇవ్వాలని పట్టుబట్టారు. దీంతో గందరగోల పరిస్థితి నెలకొంది. గ్రామ పెద్దలు ఎంత నచ్చజెప్పినా వెంకటేష్, హనుమంతరెడ్డి, నల్లారెడ్డి ఆలయ ధర్మకర్త పదవికి నువ్వా నేనా అంటూ పోటీ పడ్డారు. దీంతో చేసేది లేక గ్రామ పెద్దలు ఆలయ ధర్మకర్త ఎంపికను వాయిదా వేశారు. రాబోయే రోజుల్లో త్రిముఖ పోటీలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయ ధర్మకర్తగా ఎవరు నియమితులవుతారో వేచిచూడాల్సి ఉంది.

నిందితులు అరెస్టు..

విశాలాంధ్ర - చిప్పగిరి: మండల పరిధిలోని బంటనహాల్ గ్రామానికి చెందిన రామాంజనేయులు పై దాడి కేసులో నిందితులను అరెస్టు చేయడం జరిగిందని పత్తికొండ డిఎస్పి వెంకటరామయ్య పాత్రికేయుల సమావేశంను నిర్వహించారు. డి.ఎస్.పి వెంకటరామయ్య మాట్లాడుతూ ఈనెల 13న బంటనహాల్ గ్రామం నందు రాస్తా విషయములో గ్రామానికి చెందిన ఇరువురి దాడిలో తీవ్రంగా గాయపడిన రామాంజనేయులు గురువారం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతూ మృతి చెందారు. రాస్తా విషయములో గ్రామానికి చెందిన రామాంజనేయులపై అదే గ్రామానికి చెందిన తలారి సురేష్, వంశి , రామంజిని , కృష్ణమూర్తి, తలారి లక్ష్మీదేవి ,గణేష్ ,లక్ష్మీదేవిలు దాడి చేయడంతో రామాంజనేయులు తీవ్రంగా గాయపడటంతో చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు గుంటకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం జిల్లా కేంద్రమైన అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడనుండి మెరుగైన చికిత్స కోసం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మూడు రోజులు చికిత్స పొందుతూ కోలుకోలేక గురువారం తీవ్రంగా గాయపడిన రామాం జనేయులు మృతి చెందారన్నారు. దాడి చేసిన నిందితులను శనివారం ఆలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట చలపతి, చిప్పగిరి ఎస్ఐ సతీష్ కుమార్ చిప్పగిరి గ్రామ సమీపములోని గుమ్మనూరు,బంటన హాల్ జంక్షన్ వద్ద తలారి సురేష్ తో పాటు మరో ఆరుగురిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేయడం జరిగిందన్నారు.

బీసీ ఇందిరమ్మ జన్మదిన వేడుకలు



విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ జన్మదిన వేడుకలను టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయం నందు టిడిపి మండల కోఆర్డినేటర్ కోటపాడు శివరామిరెడ్డి ఆధ్వర్యంలో బిసి ఇందిరమ్మ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఆయన ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో నాగేశ్వర్ రెడ్డి, ఎర్రగుడి దస్తగిరి,నంద్యాల ప్రసాద్,నరసింహులు, బిజ్జం విజయభాస్కర్ రెడ్డి, వెంకటరాముడు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర - జిల్లా పరిషత్ కర్నూల్ : పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజలు ఆరోగ్యంగా బాగుంటుందని కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం కర్నూలు మండలం నందు గల గ్రామ పంచాయతీలలో కోడుమూరు ఏమ్మెల్యే బొగ్గుల దస్తగిరి,కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ పంచాలింగాల గ్రామంలో చీపురుపలట్టి కళ్ళునీల్లో శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మండల స్పెషల్ ఆఫీసర్ జి. శ్రీనివాసులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.రఘునాథ్, మండల విస్తీర్ణ అధికారి మరియు ఇతర మండల అధికారులు గ్రామ, మండల నాయకులు ఇంకా గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఉపాధి పనులకు వెళ్లాలి

విశాలాంధ్ర - సి బెళగల్ : ప్రతి ఒక్కరూ ఉపాధి పనులకు వెళ్లాలని మండల ప్రత్యేక అధికారి శ్యామల అన్నారు. శనివారం మండల కేంద్రమైన సి.బెళగల్ లోని ఎస్సీ కాలనీలో ఆమె పర్యటించి బీసీ వాళ్లు చాలా రోజుల నుండి ఉపాధి పనులకు వెళ్తున్నారని ఎస్సీ కాలనీలో పనులకు పోవడం లేదని కావున 50 మంది ఒక గ్రూపుగా ఏర్పడి మీరే ఒకరిని మేటిగా నిర్ణయించుకుని సోమవారం నుండి కచ్చితంగా ఉపాధి పనులకు రావాలని పనులు పెట్టడానికి ఉపాధి సిబ్బంది సిద్ధంగా ఉన్నారని అందువలన ప్రతి ఒక్కరూ ఉపాధి పనులకు వెళ్లాలని ఆమె ఎస్సీ కాలనీ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఎంపీడీవో రాణెమ్మ, ఏపిఓ రామన్న, టీఏలు , ఎఫ్ఏలు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

విశాలాంధ్ర - కోడుమూరు : ఈనెల 13వ తేదీన కర్నూలులోని బళ్లారి చౌరస్తా సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బి వంశీకృష్ణ నాయుడు(27)అనే యువకుడు కర్నూలులోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక శనివారం మృతి చెందాడు.ఒక్కగానొక్క కుమారుడు రోడ్డు ప్రమాదం కారణంగా మృతి చెందడంతో ఆకుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళితే..కోడుమూరు పట్టణానికి చెందిన బి వెంకటేశ్వర్లు కుమారుడైన బి వంశీకృష్ణ ఫార్మ్ డి విద్యను పూర్తి చేసి, కర్నూలులోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యుడిగా విధులు నిర్వహిస్తున్నాడు.ఈనెల 13న సాయంత్రం తన సమీప బంధువైన కమ్మయ్య అనే యువకుడుతో కలసి స్కూటీపై బళ్లారి చౌరస్తా మీదుగా సంతోష్ నగర్ కు వెళ్తుండగా మార్గమధ్యంలో స్పీడ్ బ్రేకర్ దాటుతూ స్కూటీ అదుపుతప్పి ఇద్దరు కింద పడ్డారు.ఈ రోడ్డు ప్రమాదంలో వంశీకృష్ణ తలకు తీవ్రగాయలై అపస్మారక స్థితికి చేరుకొని కుప్పకూలాడు.స్కూటీపై వెనక కూర్చున్న కమ్మయ్య అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. అదే రహదారిపై వెళ్తున్న ప్రయాణికులు,ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వారిద్దరిని వెంటనే చికిత్స నిమిత్తం స్థానిక ప్రైవేటు హాస్పిటల్ కు తరలించారు.విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు వెంటనే కోడుమూరు నుండి బయలుదేరి కర్నూలుకు వెళ్లి అక్కడి నుంచి వారిని మెరుగైన వైద్యం కోసం స్థానిక కార్పొరేట్ వైద్యశాలకు తీసుకెళ్లారు.అక్కడ చికిత్స పొందుతున్న వంశీకృష్ణ శనివారం మృతి చెందారు.అల్లారుముద్దుగా పెంచుకున్న తమ కుమారుడు ఉన్నత విద్యను చదివి,ప్రయోజకుడై వైద్య వృత్తిలో స్థిరపడిన ఆనందాన్ని,సంతోషాలను పంచుకునే సమయంలో ఇలా రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడడం జీర్ణించుకోలేని ఆ కుటుంబసభ్యులు గుండెలవిసేలా రోదించడం పలువురిని కంటనీరు పెట్టించింది.కాగా కమ్మయ్య హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు.ఇదిలా ఉండగా శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కోడుమూరు పట్టణానికి చెందిన ముగ్గురు చేనేత కార్మికులు మృతి చెందిన సంఘటనను మరువక ముందే,రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ కోలుకోలేక పట్టణానికి చెందిన వంశీకృష్ణ మృతి చెందడం పట్ల పట్టణ ప్రజలందరూ తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు.హృదయ విధారకరమైన ఈ సంఘటనలతో పట్టణ ప్రజలంతా ఒకింత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఏది ఏమైనా రోడ్డు ప్రమాదాల నివారణకు ఉన్నతాధికారులు అవసరమైన చర్యలు తక్షణమే చేపట్టాలని సీపీఐ,పలువురు ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.

అక్షర కృషీవలుడు సుమాల చిన్న దుర్గన్న



విశాలాంధ్ర - ఆదోని : రాజ్యాంగ నిర్మాత,బడుగు వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి అర్ అంబేద్కర్ స్ఫూర్తితో అక్షర కృషీవలుడు ప్రిన్సిపల్ మాల చిన్న దుర్గన్న ఉరఫ్ జైపాల్ విద్యార్థులను తీర్చిదిద్దుతూ,సమాజంలో తన పాత్ర ఉండేందుకు పరిశోధన చేసి డాక్టరేట్ అవార్డు అందుకోవడం శుభపరిణామం అని అరసం జిల్లా అధ్యక్షుడు కలం ప్రహ్లాద అన్నారు. శనివారం పట్టణంలోని అరుణోదయ పాఠశాల లో డాక్టరేట్ అవార్డు గ్రహీత సుమాల చిన్న దుర్గన్నకు మిత్రులు, బంధువులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రహ్లాద మాట్లాడుతూ దళిత గ్రామీణ కుటుంబ నేపథ్యంలో ఎన్నో సవాళ్ల మధ్యన విద్యాభ్యాసం కొనసాగించి అంచెలంచెలుగా ఎదిగి అధ్యాపక వృత్తి చేపట్టి ప్రిన్సిపాల్ స్థాయికి ఎదిగారన్నారు.వృత్తి లో కొనసాగుతూ నిత్య గ్రంథ పఠనాలు ద్వారా,సమాజంలో జరుగుతున్న పరిణామాలు పరిశీలించి అధ్యయనం చేసేందుకు ప్రణాళికలు రచించుకున్నారన్నారు.జమ్మలమడుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల డాక్టర్ దివాకర్ రెడ్డి,శ్రీకృష్ణ దేవరాయ యూనివర్సిటీ ప్రొఫెసర్ రాజనీతి శాస్త్రం విభాగ అధిపతి ఆనంద నాయుడు పర్యవేక్షణలో "ఇండియా పాకిస్థాన్ సంబంధాలు,ద్వైపాక్షిక శాంతి ప్రక్రియ" పై పరిశోధన చేయడం గొప్ప విషయమన్నారు .ఉన్నత స్థితికి చేరుకున్న సామాజిక సేవ మెండుగా నింపుకొని నిరుపేద విద్యార్థులకు చేయూత ఇస్తూ నేటి తరానికి స్ఫూర్తిగా ని లిచారన్నారు.అంతకుముందు డాక్టరేట్ చిన్న దుర్గన్న ను శాలువ ,పూలమాలతో సత్కరించి పుస్తకాన్ని బహూకరించారు. కార్యక్రమంలో మిత్రులు నాగన్న,దేవ సహాయం, వెంకటేశ్వర్లు,బోజ,దశరథ రాముడు బంధువులు రామలింగ, మోహన్, బతుకన్న,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

సబ్ డిస్టిక్ లెవెల్ అడ్వైజరీ కమిటీ సమావేశం



విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : ఆత్మకూరు సబ్ డిస్టిక్ లెవెల్ అడ్వైజరీ కమిటీ, మల్టీ మెంబర్ అప్రోపియేట్ కమిటీ చైర్ పర్సన్ డివిజనల్ రెవెన్యూ ఆఫీసర్ డి.నాగజ్యోతి, నంద్యాల జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ అడ్వైజరీ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ కాంతారావు నాయక్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆత్మకూరులో నిర్వహించడం జరిగింది. పిసి అండ్ పి ఎన్ డి టి చట్టాన్ని పటిష్టంగా అమలుకు డివిజన్ స్థాయి సమావేశం నందు డివిజన్ స్థాయిలో డికాయ్ ఆపరేషన్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, డివిజన్ స్థాయి హై స్కూల్స్ జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. అంగన్వాడీ టీచర్స్, ఆశ కార్యకర్తలకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని కమిటీ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీ ప్రసన్న, సీఐ ఎం సురేష్ కుమార్ రెడ్డి, జుల్ఫికర్ అహ్మద్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి వెంకటేశ్వర్లు, హెల్త్ ఎడిటర్ కే మద్దిలేటి, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ కల్లూరి పెద్ద మస్తానయ్యలు పాల్గొన్నారు.

ఘనంగా త్యాగరాజ స్వామి ఆరాధన



విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : స్థానిక గాయత్రి మాత ఆలయంలో శనివారం త్యాగరాజ స్వామి ఆరాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వేద పండితులు దక్షిణామూర్తి , అర్చకులు త్యాగరాజ స్వామికి విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం త్యాగరాజ స్వామి చిత్రపటాన్ని ఊరేగింపుగా గాయత్రి మాత ఆలయం నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు, అక్కడినుండి బిక్షాటణ కార్యక్రమం నిర్వహిస్తూ గాయత్రి మాత ఆలయం వరకు రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ కు చెందిన నాదస్వర విధ్వాంసులు చేసిన త్యాగరాజకృతులు అందరిని ఆదరించాయి. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగమోహనావు, బ్రాహ్మణ సంఘం నాయకులు మాధవరావు, సుబ్బారావు, పతంజలి శ్రీనివాసరావు , వెల్లాలశేషు, ప్రసాద్, రఘు, వ్యాస్, పద్మనాభ శర్మ, సుధాకర్ రావు, కరణం శ్రీనివాసరావు తదితర బ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా బిసి ఇందిరా రెడ్డి జన్మదిన వేడుకలు



విశాలాంధ్ర - బనగానపల్లె : బనగానపల్లె పట్టణంలోని టంగుటూరి సీనయ్య కార్యాలయంలో రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బిసి ఇందిరా రెడ్డి జన్మదిన వేడుకలను టిడిపి నంద్యాల జిల్లా వాణిజ్య విభాగ చైర్మన్ టంగుటూరి సీనయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టంగుటూరి సీనయ్య మాట్లాడుతూ బీసీ ఇందిరా రెడ్డి సమాజానికి హాని కలిగించే ప్లాస్టిక్ నిర్మూలనకు అహర్నిశలు కృషి చేస్తున్నారని ఇందులో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని బీసీ ఇందిరా రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో బాలరాజు, భాస్కర్ రెడ్డి, ఆర్సి నాగిరెడ్డి, శీను, బందారు ప్రకాష్, సుధాకర్ టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే



విశాలాంధ్ర - వెల్దుర్తి : మండల కేంద్రంలోని రామాలయం,సంత బజార్, పోలీస్ స్టేషన్, మీదుగా వెళ్లే సీసీ రోడ్డును ఒక సీసీ రోడ్డు 10 లక్షల ఖర్చుతో మరొక సి సి రోడ్డు 22 లక్షల నిధులతో పూర్తి చేశారు. సిసి రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఎమ్మెల్యే కేఈ శ్యాం బాబు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలు గడిచిన ఒక్క సీసీ రోడ్డు ప్రారంభానికి నోచుకోలేదు కూటమి ప్రభుత్వం వచ్చి ఆరు నెలలు పూర్తి అయ్యే లోపలనే మండలంలో సిసి రోడ్లు చాలావరకు పూర్తి చేసామన్నారు. అనంతరం స్థానిక టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అధికారులు తాసిల్దార్ చంద్రశేఖర్ వర్మ, ఎంపీడీవో సుహాసిని అమ్మ, ఏపీఓ లక్ష్మన్న, ఈవో ఆర్డి రవి కిషోర్ , సీనియర్ టిడిపి నాయకులు మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్ గౌడ్, బొమ్మిరెడ్డి పల్లె సుబ్బరాయుడు, , టిడిపి మండల అధ్యక్షులు టీ. బలరాం గౌడ్, టిడిపి యువ నాయకులు బొమ్మన రమాకాంతారెడ్డి, గుండ్రాతి సుధాకర్ గౌడ్, వడ్డెర సంఘం మండల అధ్యక్షుడు మహేష్ బాబు,మల్లికార్జున, సిద్ధం గట్టు వెంకటేశ్వర్లు, గిడ్డయ్య, చిన్న హరి, పెద్ద హరి, సిద్ధనగట్టువెంకటేశ్వర్లు,గోవర్ధనగిరి బ్యాండ్ మద్దిలేటి,గోపాల్, తదితరులు పాల్గొన్నారు.



పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర - నందికొట్కూరు : పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ కమిషనర్ బేబీ, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణంలోని స్థానిక మున్సిపాలిటీ ఆవరణలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యే , చైర్మన్ రోడ్లను శుభ్రం చేసి, అనంతరం అంబేద్కర్, పటేల్విగ్రహాలకు పూలమాల వేశారు. మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి, ఏపీఎం శ్రీనివాసులు, మెక్కా శాంత కుమారి, మున్సిపల్ వైస్ చైర్మన్ రబ్బాని, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యశాలలో స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల ఆవరణంలో వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ సుజాత ఆధ్వర్యంలో వైద్యుల బృందం,సిబ్బంది స్వచ్ఛత దివస్, స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంపై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వైద్యశాల ప్రాంగణం, వార్డులు, ఓ పి, ల్యాబ్ తదితర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్ర మంలో వైద్యురాలు ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర- బనగానపల్లె: మండల పరిధిలోని కాపుల పల్లె గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్ర మంలో భాగంగా గ్రామ సర్పంచ్ యడమ కంటి తులసి రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రతిజ్ఞ చేశారు.

దివ్యాంగుల ఎంప్లాయిస్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - ఆదోని రూరల్: గ్రామ వార్డు సచివాలయ దివ్యాంగుల ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ రాష్ట్ర కోఆర్డినేటర్ అమ్రేష్ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ ఛాంబర్ లో మునిసిపల్ కమిషనర్ కృష్ణ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా అమరేష్ దివ్యాంగుల ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల మున్సిపల్ కమిషనర్ కృష్ణకు తెలిపుతూ వినతి పత్రాన్ని సమర్పించారు. కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ దివ్యంగా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన్నట్లు మీడియాకు తెలిపారు. పరశురాం,అనిత ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఇవ్వాలి



విశాలాంధ్ర - హొళగుంద : ఆలూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ పదవి రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి చిన్న హట శేషగిరికి ఇవ్వాలని ఎస్డిపిఐ నాయకులు ఎఫ్ హమీద్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ విలేకరులతో మాట్లాడుతూ చిన్న హట శేషగిరి తెలుగుదేశం పార్టీలో చేరుకైన నాయకుడిగా పని చేశారని పార్టీ అభివృద్ధికి, పార్టీ అభ్యర్థుల విజయానికి శ్రమపడ్డారని అన్నారు. చైర్మన్ పదవి మండలానికి ఇస్తే ఎంతో గుర్తింపు పొందుతామని అలాగే నియోజకవర్గానికి ఎంతో అభివృద్ధి చేస్తారని అన్నారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఎస్సీలకు రిజర్వ్ అయిందని రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి చిన్నహేట శేషగిరి కి చైర్మన్ పదవి పట్టపెట్టడానికి రాష్ట్ర టిడిపి అధిష్టానం, జిల్లా టిడిపి అధ్యక్షులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఏసీడీపీఐ నాయకులు సుభాన్, ఆఫీస్, అబ్దుల్ రెహమాన్, సలాం, అల్లా బకాష్ పాల్గొన్నారు.

చైర్మన్ పదవి ఎస్సీ సామాజిక వర్గానికే..

విశాలాంధ్ర - హొళగుంద : తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడినా వ్యక్తి ఆలూరు పట్టణానికి చెందిన కొమ్మురాజు విద్య వంతుడని టిడిపి యువ నాయకుడు రాజా శేఖర్ గౌడ్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రామాంజనేయులు కుటుంబం గత (30) ముప్పై సంవత్సరాలనుండ పార్టీ కోసం చాలా కష్టపడుతున్నారని గతంలో విరి సోదరుడు కొమ్ము రామాంజిలు ఎంపీపీ గపోటీ చేసి స్వల్ప మెజారిటీతో ఓటమి చెందినకూడా పార్టీ కష్టకాలంలో కూడా పార్టీకి వెన్నుముకగ పనిచేశారని ఇలాంటి యువతకు ప్రాధాన్యత ఇస్తే పార్టీలో ఉండే యువకులు ఇంకా ఉత్సహంగా పని చేస్తారని అన్నారు. ఆలూరు నియోజకవర్గంలో యువకులు ఎక్కువగా ఉన్నారు అధిష్టానం గుర్తించియువకులకు పదవులు కేటాయించాలని పేర్కొన్నారు.